# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 10, డిసెంబర్ 2025


## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

*** ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాల అలాట్మెంట్ కోసం చివరి విడత ర్యాండమైజేషన్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డీపీఓ రమేష్, డిడబ్ల్యూఓ మిల్కా, డిఎల్పీఓ ఫణీందర్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పోలీసు బందోబస్తు ఏర్పాటు



**★ ఎస్పీ నితికా పంత్**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగపూర్ మండలాల్లో ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ సంసిద్ధమని జిల్లా ఎస్పీ నితికా పంత్ మంగళవారం తెలిపారు. ఈ నెల 11న తొలి విడత ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధమని, ఎన్నికలు శాంతియుతంగా మిగతా 2లో..



## తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి

*** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని, మహిళను ఇంటి దేవతగా అభిమానిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ తెలంగాణ సంస్కృుృతిలో కుటుంబంలో కొడుకు, కూతుళ్లలో ఆడబిడ్డకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, కుటుంబానికి యజమానిగా చేసి రేషన్ కార్డులు, గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం

మిగతా 2లో..

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన డీఎస్పీ



**సిర్పూర్(టి), డిసెంబర్ 9,**

**ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఈడెన్గార్డెన్ పాఠశాలను మంగళవారం కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ సందర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు పాఠశాలలో ఎన్నికల సిబ్బంది కొరకు సదుపాయాలను, ఎలక్షన్ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పాఠశాల సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ ధర్మేంద్ర తహసిల్దార్ రహీముద్దీన్ ఎంపీడీవో సత్యనారాయణ సీఐ సంతోష్ ఎస్సై సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు



**★ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**ఆదిలాబాద్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించే సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షి ంచాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు

మిగతా 2లో..

# ఎన్నికల నిర్వహణకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికల కోసం 550 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 200 మంది ఇతర శాఖల సిబ్బంది మొత్తంగా 750 మందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొదటి ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలో144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు ఆ పైగా వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదని, అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి

(మొదటిపేజీ తరువాయి)

వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఈ సంస్కృతిని భావితరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్‌కు సంబంధం లేకుండా ఎన్నికల పాసులు జారీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

పంచాయతీ ఎన్నికల్లో అక్రిడేషన్ కార్డుకు సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టు లకు పాసులు జారీ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కలెక్టరేట్ కార్యాలయ ఏఓ కిరణ్‌ను కోరారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో కొంతమంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లేవన్నారు. దీంతో వర్కింగ్ జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అక్రిడేషన్ కార్డులు లేని వర్కింగ్ జర్నలిస్టులకు పంచాయతీ ఎన్నికల పాసులు జారీ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్ గౌడ్, ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్ రావు, జర్నలిస్టులు సురేష్ చారి, రాధాకృష్ణ చారి, రాంబాబు, రవీందర్, ఎన్ మినేష్, అవినాష్ , మోయిన్, చేతన్, రాందాస్, ముబశిర్, మిలిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మంచిర్యాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రెండు ప్యానెల్ పోటీ చేయగా దూస కృష్ణ, శంకర్ గౌడ్ ప్యానల్ పాల్గొనగా దూస కృష్ణ ప్యానల్ విజయం సాధించారు. అధ్యక్షులుగా దూసకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి జగన్, కోశాధికారిగా పులసాని పాపారావు, అసోసియేట్ అధ్యక్షులుగా కస్తూరి నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా బి సత్యనారాయణ, బి రాజమౌళి, మహిళా ఉపాధ్యక్షురాలిగా కోడి సంపూర్ణ, ప్యానల్ గెలుపొందారు. మొత్తం 80 ఓట్లకు గాను 72 ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు.



ఎన్నికైన నూతన సభ్యులతో అధ్యక్షుడు

# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు

(మొదటిపేజీ తరువాయి)

బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో భాగంగా ఆరు మండలాల్లో, 166 సర్పంచ్, 1392 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి అని చెప్పారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. సరిపడినంత మంది సిబ్బందిని నియమించడంతో పాటు, వారికి శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు. పోలీసు బందోబస్తుతో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు టి.వెంకన్న, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఒ రమేష్, డిడబ్ల్యుఒ మిల్కా, డీఎల్పీవో ఫణీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికలపై పీఓలకు శిక్షణ

**వేమనపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

వేమనపల్లి మండలంలోని రైతు వేదికలో మంగళవారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పిఒలకు (ప్రిసైడింగ్ ఆఫీసర్స్) శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో కుమారస్వామి తెలిపారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా పిఒలు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై పూర్తిస్థాయి అవగాహనతో కూడిన శిక్షణ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఒ వెంకటేష్, ఆర్ఐ ఖాళిక్ అధికారులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలి

**- డీఎంహెచ్ఓ అనిత**

**వేమనపల్లి, ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ నోడల్ ఆఫీసర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. అనిత వైద్య బృందంతో కలిసి మంగళవారం వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించాల్సిన వైద్య శిబిరాలపై ఆశలు, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు. సమయానికి రిపోర్ట్ చేయాలని అన్నారు. మందుల వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం స్థానిక నాయకులతో కలవరాదన్నారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి అరుణ శ్రీ, ఎన్ హెచ్ఎం ప్రశాంతి, వైద్యాధికారులు రాజేష్, అన్వేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**లక్షెట్టిపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, హాజీపూర్, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొన్నారు. లక్షెట్టిపేట మండలంలోని మిట్టపల్లి, గుల్లకోట గ్రామాల్లో, దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో, హాజీపూర్ మండలంలోని దొనబండ గ్రామంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపును కోరుతు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల యొక్క గుర్తులపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కోరారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

## గోల్డ్ మెడల్ సాధించిన ఉదారి వర్షిత్‌గౌడ్

**మంచిర్యాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

శ్రీనివాస రామానుజన్ జన్మదినమును డిసెంబర్ 22 పురస్కరించుకుని ఎన్ఐటి,ఎన్, గురు సొల్యూషన్స్ రిప్రజెంటేటివ్ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్మెల్ సీబీఎస్ఈ హైస్కూల్‌లో నిర్వహించిన మ్యాథ్స్ క్విజ్ కాంపిటీషన్‌లో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఉదారి వర్షిత్ కుమార్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సిస్టర్ రినెట్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



గోల్డ్ మెడల్ అందుకుంటున్న విద్యార్థి

# పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటించాలి

**సిరికొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**



సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సిరికొండ మండలంలో ప్రతి గ్రామంలో పోలీసు శాఖ సూచించిన నియమాలు కచ్చితంగా పాటించాలని ఇచ్చోడ సిఐ సిహెచ్ రమేష్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలకు 100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు అమలులో ఉంటాయని, అనవసర గుమికూడడు పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వస్తువులకు అనుమతి ఉండదని చెప్పారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే ఓటర్ల ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. క్యూలైన్ పద్ధతిని పాటించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే లేదా కించపరిచే పోస్టు పెడుతున్న వారిపై నిఘా పెంచినట్లు తెలిపారు. ఏ సమాచారమైనా వెంటనే డయల్ 100 ద్వారా తెలియజేయాలని సూచించారు. గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించరాదని, అనుమతి ఉన్నప్పటికీ టపాకాయలు పేల్చడం నిషేధమని చెప్పారు. సున్నిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్లు కొనసాగుతాయని, ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు పోలీసు బృందాలు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా విధులు నిర్వహిస్తుందన్నారు.



చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేస్తున్న ఎన్నికల పరిశీలకులు మనోహర్

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### - ఎన్నికల అబ్జర్వర్ మనోహర్

**తాండూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎన్నికల పరిశీలకులు మనోహర్ అన్నారు. మండలంలోని రేపల్లెవాడ వద్ద ఏర్పాటు చేసిన మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభాల గురి చేసేందుకు తరలించే డబ్బు, మద్యం రవాణా జరగకుండా అరికట్టాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ జ్యోత్స్న, నాయబ్ తహసిల్దార్ కల్పన ఉన్నారు.



## ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**తాండూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సురభి గార్డెన్ లో మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల సామగ్రి, ఎన్నిక ఏ విధంగా నిర్వహించాలి, ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఫలితాలు వెల్లడి తదితర ఎన్నికల ప్రక్రియపై ట్రైనింగ్ అబ్జర్వర్ ఈర్ల శంకర్, జనరల్ అబ్జర్వర్ మనోహర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, డిఎల్పిఓ సతీష్, ఎంఈఓ మల్లేశం, ఎస్సై సౌజన్య, జోనల్ అధికారులు సంతోష్, మనోహర్, లత, పాల్గొన్నారు.

## ఘనంగా దీక్షా విజయ్ దివస్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన 11 రోజుల పాటు అమరణ దీక్ష చేపట్టి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలవడేలా చేసిన చారిత్రక రోజు సందర్భంగా దీక్షా విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి సింగిల్ విండో చైర్మెన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సుకోల సరస్వతి పూలమాలు వేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసి, వారిని త్వరగా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మెన్ చిలువేరు వెంకన్న, నాయకులు నిసార్, పోచయ్య, దూడల అశోక్, జావెద్, సాజిద్, అన్సార్, సాలాం, చందు, నారాయణ, కార్యకర్తలు, తదతరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు







**లక్షెట్టిపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని ఐబి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మండల, పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనలో సోనియా గాంధీ పాత్ర అపారమైనది. ఆమె దూరదృష్టితోనే తెలంగాణ రాష్ట్రం వెలుగులోకి వచ్చిందని అన్నారు. రాష్ట్ర అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, మండల, పట్టణ అధ్యక్షులు పింగళి రమేష్, ఎండి ఆరిఫ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ చైర్‌పర్సన్, తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి కీలకంగా నిలిచిన సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల త్యాగాలను గౌరవించి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సోనియమ్మ ఆశీస్సులతో 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా పాలన కొనసాగిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, శ్యామ్ గౌడ్, పలిగిరి కనకరాజు, మెట్ట సుధాకర్, యాకుబ్ అలీ, మేకల శ్రీను, పుల్లూరి కళ్యాణ్, ఉప్పులపు సురేష్, గోపతి బానేష్, బత్తుల వేణు, రామకృష్ణ, రామ్‌సాయి, గోళ్ల మల్లేష్, సరేష్, బత్తుల శ్రీను, నక్క శ్రీను, కనుకుంట్ల కనకయ్య, బాలు, భైర మల్లేష్, డిష్ మల్లేష్, అలాగే పుష్ప, దీప, శారద, రాజేశ్వరి, సృజన తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

**మంచిర్యాల, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రదాత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను మంగళవారం మంచిర్యాలలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఈ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేశారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని, ఆమె నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 3వ విడత ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3 విడతలుగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అధికారులకు, ఓటర్లకు మౌలిక వసతులు అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్

**జైపూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు మంగళవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్. ఎం నరసింహ రావు స్వాగతం పలికారు. ఈ సందర్శనలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేశారు. మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని, మిథనాల్ ప్లాంటు, ఏరియా స్టోర్స్‌ను తనిఖీ చేశారు. పవర్ ప్లాంట్‌లో ఉన్న సిఐఎస్ఎఫ్ కమాండెంట్‌ను కలసి ప్లాంటు సెక్యూరిటీ విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. అనంతరం సిఐఎస్ఎఫ్ కంట్రోల్ రూమ్, మెయిన్ గేటు, మెటీరియల్ గేటులను తనిచ చేసి ప్లాంటుకు వచ్చే మనుషులకు, వాహనాలకు గేటు పాస్ ఇచ్చే విధానాన్ని ,అక్కడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లాంటుకు మొదటి సారి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు విచ్చేసిన సందర్భంగా జిఎం నరసింహ రావు వారిని శాలువాతో సన్మానించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్సు ఎ.జీ.ఎం మురళీధర్, పర్సనల్ డీ.జి.ఎం కిరణ్ బాబు, ఎఫ్ డీ.జి.ఎం మహేందర్. ఓటూ ఈడి వెంకటయ్య, ఎస్.ఓ.టు జిఎం శంకర్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



సెక్యూరిటీ అధికారికి సన్మానం చేస్తున్న పవర్ ప్లాంట్ అధికారులు

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- కలెక్టర్‌కు విశ్రాంత ఉద్యోగుల వినతి**

**నస్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం నూతన కార్యవర్గం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు విజ్ఞప్తి చేసింది. సోమవారం రాత్రి వరకు సాగిన బ్యాలెట్ ప్రక్రియలో 2025ఖ -2028 సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికైన మంచిర్యాల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమను తాము కలెక్టర్‌కు పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రధానంగా విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపుల ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సంఘం ప్రతినిధులు జిల్లా ట్రెజరీ అధికారి ఎస్. రాజగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యలను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. పెన్షనర్ల సమస్యలను వారికి వివరించగా, అధికారులు సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన అధ్యక్షుడు దూస కృష్ణ, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి జగన్,



కోశాధికారి పి. పాపారావు, సహ అధ్యక్షుడు కె. నాగేశ్వర్, ఉపాధ్యక్షులు బి. సత్యనారాయణ, బి. రాజమోళి, కె. సంపూర్ణ, కార్యదర్శులు బి. శంకర్ గౌడ్, కె. వైకుంఠం, సంయుక్త కార్యదర్శులు ఎల్. ప్రేమ్ రావు, కె. మల్లయ్య, నిర్వాహక కార్యదర్శులు పి. తిరుపతి, జె. కైలాసం, పి. సత్తమ్మ, బళ్ళు శంకర్ లింగం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆలయం

## ఒక్కరోజు జంతువధ నిషేధం

**సారంగాపూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ అడెల్లి మహా పోచమ్మ పున: ప్రతిష్టాపన జరిగి ఈ నెల 17న 41 రోజులు కావడంతో ఆ ఒక్కరోజు ఆలయ పరిసర ప్రదేశాలలో జంతువధ నిషేధించడం జరుగుతుందని దేవాలయ కార్యనిర్వాణాధికారి భూమయ్య, ఆలయ చైర్మన్ భోజగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 17న ఆలయంలో మండల పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.



## నాణ్యమైన విద్యను అందించాలి

**నార్నూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీపీస్ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. ఆయన వెంట ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా సాధుపుంగవులకు స్వాగతం

**సారంగాపూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**



ఉత్తర భారతదేశం నుంచి 300 మంది సాధు మహాత్ములు, సత్పురుషులు, యోగులు, ఋషి సమానులు, సిద్ధ పురుషులు గోదావరి పరిక్రమ (ప్రదక్షిణ) నిమిత్తంగా బయలుదేరి మంగళవారర నిర్మల్ చేరుకున్నారు. వీరి స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికినారు. గోదావరి నది మహారాష్ట్రలోని నాసిక్‌లో ప్రారంభమై ఆంధ్రప్రదేశ్‌లో అంతర్వేదిలో సముద్రంలో కలుస్తుందని మహాత్ములందరూ 15 రోజులపాటు నాసిక్ నుండి బయలుదేరి గోదావరి మార్గాన్ని అనుసరించి సముద్రం వరకు వెళ్లి అక్కడినుండి అంతర్వేదిని చేరుకొని "యానం" అనే ప్రాంతం నుండి అవతలి వైపుకు చేరుకొని సముద్రాన్ని దాటుకొని మళ్లీ నాసిక్ చేరుకుంటారని వారు తెలిపారు. ఈ ఒక్క యాత్రను మనం గోదావరి పరిక్రమ అంటారని వివరించారు. ఈ మొత్తం యాత్రకి 15 రోజుల సమయం పడుతుందని, గోదావరి ప్రదక్షిణకు బయలుదేరిన 300 మంది మహాత్ములు, పీఠాధిపతులు, యోగులు, సత్పురుశులు, శ్రీ శ్రీ శ్రీ నందిపేట్ రాములు మహరాజ్ సమేతంగా నిర్మల్‌కి చేరుకున్నారు. ఈ నెల మార్గశిర మాసం, చాలా పుణ్యప్రదమైన మాసం, ఈ మాసంలోనే మనకు ధనుర్మాసం ప్రారంభమవుతుందన్నారు. ఒకే చోట 300 మంది మహాత్ముల, పుణ్యపురుషుల, దివ్య ఆత్మల దర్శనం ఎంతో పుణ్యప్రదం కాబట్టి భక్త మహాశయులందరూ, మాతృ శక్తి, వ్యాపార సంఘాలు, ఆధ్యాత్మిక, ధార్మిక వ్యక్తులు పుర ప్రముఖులు, నాయకులు, డాక్టర్స్, ఇంజనీర్స్, టీచర్స్, నిర్మల్ నగరంలోని మంజులాపూర్ నుండి మంచిర్యాల్ చౌరస్తా వరకు దారి పొడవున ప్రజలు స్వాగతం పలికి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీ సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు, నిర్మల్ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

**పెంచికల్ పేట్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. మంగళవారం మండలంలోని లోడుపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పోలింగ్ కేంద్రంలో త్రాగు నీరు, విద్యుత్, కూర్చోవడానికి సౌకర్యాలు, క్యూలైన్ నిర్వహణ, భద్రతా సంబంధిత ఏర్పాట్లపై ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియూత ధోరణిలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఆమె వెంట ఎంపిడిఓ ఆల్బర్ట్, తహసీల్దార్ తిరుపతి, ఎస్సై అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

## మానవ హక్కుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి

**కెరమెరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు మానవ హక్కుల గురించి తెలుసుకోవాలని ఎస్ ఐ ఎన్ మధుకర్ అన్నారు జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సుల్తాన్గూడ కెరమెరి బోర్లాల్గుడా అందుగుడా కరెన్జివాడ ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కులు ప్రాథమిక హక్కులు మానవ హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా150 మంది విద్యార్థులకు నోట్ బుక్ లు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్,మండల చైర్మన్ జాదవ్ రమేష్, వైస్ చైర్మన్ బోడికే రవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేస్తున్న ఎస్ఐ



సర్పంచ్, సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## లఖంపూర్ సర్పంచ్, సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

మండలంలోని లఖంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికైన సెడ్మకి సుజాత గంగాధర్‌తో పాటు సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ శాలువా కప్పి సన్మానించారు. లఖంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామస్తులు సెడ్మకి సుజాత గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను నేరడిగొండలోని తన నివాసంలో కలిశారు. దీంతో ఎమ్మెల్యే కొత్త పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్రెడ్డి, కేమ శ్రీకాంత్, ఆత్రం సుంగుపటేల్, పూజారి మడావి దేవరావు, గ్రామ పెద్దలు మెస్రం భీంరావ్, ఆత్రం లక్ష్మణ్, ఆత్రం సోనేరావ్, సెడకి గంగారాం, కోట్నాక్ శంకర్ పాల్గొన్నారు.

## డీఐఈఓ ఆకస్మికంగా తనిఖీ

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులకు విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచడానికి తగిన సూచనలు చేశారు. సైన్స్ అధ్యాపకులకు ప్రాక్టికల్స్ సిలబస్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులకు సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల యొక్క పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ నెలలో నిర్వహించే ఫోర్త్ యూనిట్ టెస్ట్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, స్లో లెర్నర్ విద్యార్థులకు స్టడీ అవర్స్ కండక్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే సునీల్ కుమార్, అధ్యాపకులు నవీన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, హైమద్, వనజ పాల్గొన్నారు.



# సాయిఈశ్వరచారి త్యాగం మరువలేనిది

## బిసి హక్కుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి - బీసీ విద్యార్థి జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ

బెల్లంపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఈ నేల 12న మంచిర్యాల పట్టణంలో బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ నిర్వహించే బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయసాధన సభ, విద్యార్థి సంఘాల, కులసంఘాల, ప్రజా సంఘాల, వివిధ రాజకీయ పార్టీల మరియు స్వచ్ఛంద సేవా సంస్థల కవుల, కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశంకి సంబదించిన పోస్టర్లను ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి త్యాగం మరువలేనిదని, యావత్ బీసీ సమాజం మేల్కోవాల్సిన విషయమాని, వారిని స్మరించుకుంటూ మంచిర్యాల జిల్లాలో సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ మరియు విద్యార్థి సంఘాల, కుల సంఘాల, ప్రజా సంఘాల, వివిధ రాజకీయ పార్టీల మరియు స్వచ్ఛంద సేవా సంస్థల కవుల, కళాకారులతో పార్లమెంట్ శీతకాల సమావేశంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చాలని, ఆది జరగని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో ప్రవేట్ బిల్లుగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని, ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ నోటిఫకేషన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే నోటిఫికేషన్లు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ మంత్రులు, ఎంపీ, ఏమ్మెల్యే, ఏమ్మెల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమమలోకి రావాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి



బీసీ కుల సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కవులు, కళాకారులు రాజకీయ నాయకులు మేధావులు మద్దతుదారులు, ప్రజలు స్వచ్ఛంద సంస్థలు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నారేడ్ల శ్రీనివాస్, పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు తోట రాజేష్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, టీవీయూవీ పట్టణ సహాయ కార్యదర్శి ప్రసాద్, బీసీ ఉద్యమ నాయకుడు సమయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

ఆసిఫాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో 15.50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కలెక్టరేట్ ఏఓ కిరణ్, రహదారులు భవనాల శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, సభ్యులు

## సర్పంచుగా ఏకగ్రీవం

బోథ్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:

మండలంలోని మర్లపెల్లి గ్రామంలో ఎన్నికలకు ముందే పార్టీలకు అతీతంగా ఆయా రాజకీయ పార్టీల సభ్యులు గ్రామ పెద్దలు యువకులు కలిసి పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచుగా రాథోడ్ షీలా బాయి, ఉప సర్పంచు తలంపుల రమేష్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకవర్గ సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తే సింగరేణి ధ్యేయం

### - శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్

### - ఆర్.కె 7 గనిలో ఘనంగా 56వ రక్షణ పక్షోత్సవాలు ప్రారంభం

నస్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

రక్షణతో కూడిన ఉత్పత్తే సింగరేణి సంస్థ ధ్యేయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్.కె 7 గనిలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జీఎం (ఎన్విరాన్మెంట్) బి. సైదులుతో కలిసి ప్రారంభించారు. జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంస్థ 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం దిశగా సాగుతున్న తరుణంలో, కార్మికుల రక్షణే పరమావధిగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి రక్షణ పరికరాలు ధరించి, నిబంధనలు పాటిస్తూ ఉత్పత్తిలో భాగస్వాములు కావాలన్నారు. పక్షోత్సవాల్లో భాగంగా సేఫ్టీ టీమ్స్ ప్రతిరోజూ గనిలో తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జీఎం బి. సైదులు మాట్లాడుతూ.. ఆర్.కె 7 గని గతంలో రక్షణ, స్టవింగ్ విభాగాల్లో అవార్డులు సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. రక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభం కావాలని హితవు పలికారు. గనిలో మహిళా అధికారులు విధులు నిర్వర్తించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, గని ఏజెంట్ కుర్మ రాజేందర్, మేనేజర్ జె. తిరుపతి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ కిషన్ రావు, గని రక్షణాధికారి సంతోష్ రావు, గని సంక్షేమాధికారి సంతన్, పిట్ కార్యదర్శి సారయ్య, ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



## ఇందారంలో పది మంది సర్పంచ్ అభ్యర్థుల ఉపసంహారణ

జైపూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త

మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మంగళవారం ఎలక్షన్ అధికారులు నామినేషన్ ఉపసంహారణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 20 పంచాయతీలకు 134 మంది సర్పంచ్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. కాగా మండల వ్యాప్తంగా 53 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన వారు తమ నామినేషన్ లను ఉపాసంహారించుకున్నారు. జైపూర్మండలం కేంద్రం తర్వాత అధిక ప్రాధాన్యత కలిగిన ఇందారం గ్రామ పంచాయతి లో 13 మంది నామినేషన్ వేయగా, 10మంది నామినేషన్ లను విత్‌డ్రా చేసుకోగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు, బి.ఆర్.ఎస్ పార్టీ నుండి ఒకరు, అధికార పార్టీకి రెబల్‌గా బరిలో నిలిచారు. వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీ లో అత్యధికంగా 09 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడుతుండ గా, పొనూర్ లో 08 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు.వార్డ్ మెంబర్‌లకు సంబంధించి 535 మంది నానినేషన్ వేయగా 42 మంది తమ నామినేషన్‌లు విత్‌డ్రా చేసుకున్నారు. 493 మంది వార్డ్ సభ్యుల అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. పొనూర్ రెండు, రామరావుపేట, నర్వ, గంగిపల్లి గ్రామ పంచాయతీలలో ఒకటి చొప్పున వార్డ్‌లకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

నార్నూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రినీ పరిశీలించారు. సామగ్రి పంపిణిలో లోటు పాట్లు జరగకూడదని సూచించారు. ఎన్నికల సమయంలో ఆటంకాలు ఎదురుకాకుండా చూడాలని అన్నారు. ఆయనతో పాటు సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ రావ్, డిఎల్‌పివో ప్రభాకర్, ఎంపీడీఓ పుల్లారావ్, తహసీల్దార్ రాజలింగు, పంచాయతీ కార్యదర్శి మోతిరాం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జీఎం కార్యాలయ ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### - బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

నస్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో బహుజన ఆరాధ్య దైవం, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని శ్రీరాంపూర్ బ్రాంచ్ సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ ప్రతినిధులు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సామాజిక తత్వవేత్త పూలే విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగులకు ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైసన్ ఆఫీసర్ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ట్రెజరర్ మల్లేష్, జాయింట్ సెక్రటరీ రఘురాం, ఏరియా, పిట్ నాయకులు కొట్టే శ్రీకాంత్, వినోద్, సత్యం, నరేష్, తిరుపతి, సందీప్, నాగేశ్వరరావు, సాంబయ్య, రామచందర్, మధు, బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి)లో వాహనాల తనిఖీ

సిర్పూర్(టి), డిసెంబర్ 9, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం రోజున ఎస్సై సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్నికల సమయంలో ఆక్రమ డబ్బు ఆక్రమ మద్యం, ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని వాహనాల తనిఖీ చేపట్టామని ఎస్ఐ తెలిపారు. ఈ వాహనాల తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై సురేష్ కుమార్